సభకు భారీగా తరలిరండి..

పార్టీ ఆవిర్భావ సభ వరంగల్‌లో ఈ నెల 27 నిర్వహిస్తున్న సందర్భంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకు సంసిద్ధమవు తున్నారు.. చాలా గ్రామాల్లో స్వచ్ఛందంగా కార్యకర్తలు తరలి వెళ్లేందుకు వాహనాలు సిద్ధం చేసుకుంటున్నారు. కొన్నిచోట్ల దళిత బంధు లబ్ధిదారులు.. రైతులు.. యువకులు పార్టీ సభకు విరాళాలు అందజేస్తున్నారు. ఎన్నడూ లేనివిధంగా ఈ సభకు ఊహించని స్పందన వస్తోంది. కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు చేసుకుంటున్న ఏర్పాట్లు పార్టీ నేతలకు స్ఫూర్తి నిస్తున్నాయి. ఎండలు సైతం లెక్కచేయకుండా కేసీఆర్‌ను దీవించేందుకు వస్తున్నారు. పార్టీ పరంగా కూడా గ్రామగ్రామాల నుంచి సభకు ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం..

- లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పాలమూరు జిల్లా అధ్యక్షుడు

గ్రామాల్లో పోస్టర్లు, ఫ్లెక్సీల హోరు

భారత రాష్ట్ర సమితి 25 ఏండ్ల పండుగ సందర్భంగా ఈ నెల 27న ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు ఉమ్మడి జిల్లా కదులుతున్నది. ఇప్పటికే మహబూ బ్‌నగర్, నాగర్‌కర్నూల్ నారాయ ణపేట, గద్వాల, వనపర్తి జిల్లాల్లో మాజీ మంత్రులు, అలంపూర్ ఎమ్మెల్యే తోపాటు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు పట్టణ, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున వాల్ రైటింగ్ రాయిం చారు. ఎక్కడ చూసినా 'కేసీఆర్ జిందా బాద్', 'కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి', 'చలో వరంగల్'.. '25 ఏండ్ల పండుగను జయప్రదం చేయండి' అన్న కొటేషన్లు కనిపిస్తున్నాయి. వీటితో పల్లెలన్నీ గులాబీమయం కావ డానికి తోడు ప్రతి ఒక్కరినీ ఉత్సాహ పర్చుతున్నాయి. అంతేకాకుండా పలువురు నాయకులు ఇంటింటికీ వెళ్లి వరంగల్‌కు తరలిరావాలని, కేసీఆర్ సార్‌గా బాసటగా నిలవాలని ప్రజలను ఆహ్వానిస్తున్నారు.

నవాబ్‌పేట మండలం లింగంపల్లిలో బీఆర్ఎస్ నేతల వాల్‌రైటింగ్

నేడు పాలమూరుకు ఎమ్మెల్సీ కవిత

మహబూబ్‌నగర్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాను న్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు న్యూటౌన్‌లోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆమె పాల్గొననున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతారని పార్టీ నేతలు తెలి పారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణు లు పెద్దసంఖ్యలో తరలివచ్చి సక్సెస్ చేయా లని వారు కోరారు.

విద్యార్థులను సన్మానిస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

వనపర్తి టౌన్, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డి గురువారం శాలువా కప్పి సన్మానించారు. వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన విద్యార్థులు అభిచరణ్ 445 మార్కులు, శివాజీ 466 మార్కులు, సాయిచరణ్ 427 మార్కులు సాధించడం అభినందనీయమని మాజీ మంత్రి పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించి అండగా నిలిస్తే అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని గుర్తు చేశారు. స్వయంగా కష్టపడి చదివే విద్యార్థులకు అండగా ఉంటానని మాజీ మంత్రి భరో సానిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు భానుప్రకాశ్‌రావు, లక్ష్మీనారాయణ, విష్ణుయాదవ్, ధర్మానాయక్, గిరి, భాగ్యరాజ్, నాగన్న, మహేశ్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి విరాళం అందజేస్తున్న దళితబంధు లబ్ధిదారులు

- **చలో వరంగల్‌కు తరలేందుకు బీఆర్ఎస్ శ్రేణుల సన్నాహాలు**
- **గులాబీమయంగా పల్లె, పట్నం**
- **ఉమ్మడి జిల్లాల్లో ఏర్పాట్లు**
- **సన్నాహక మీటింగ్‌లతో సన్నద్ధం**
- **మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నేతల దిశానిర్దేశం**
- **స్వచ్ఛందంగా విరాళాలు అందజేత**

ముందుకొచ్చిన దళితబంధు లబ్ధిదారులు

రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నర లోపలే విఫలం కావడంతో జనం బీఆర్ఎస్ పార్టీపై.. కేసీఆర్ నాయకత్వంపై మళ్లీ ఆశలు పెంచుకున్నారు. పార్టీ 25 ఏండ్ల పండుగకు ఊరువాడ నుంచి పెద్ద ఎత్తున విరాళాలు మాజీ ఎమ్మెల్యేలకు అందజేస్తున్నారు. కొన్నిచోట్ల పార్టీ నేతలు కూలి పనులు చేస్తూ చందాలు వసూలు చేసి.. సభకు కార్యకర్తలను తరలించేందుకు నిధులు సమీకరిస్తున్నారు. అంతేకాకుండా కొంతమంది పార్టీ అభిమానులు స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తూ... తాము కూడా కార్యక్రమంలో భాగస్వాములమవుతామని ప్రకటిస్తున్నారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం నుంచి ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభ సందర్భంగా దళితబంధు లబ్ధిదారులు పార్టీకి రూ.32,500/- నగదును దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి అందజేశారు.

గులాబీ జోష్



పల్లెల్లో రజతోత్సవ సంబురం

మహబూ బ్‌నగర్, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా పురుడు పోసుకున్న గులాబీ పార్టీ రజతోత్సవ సభకు తరలివెళ్లేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రతి పల్లె ఎదురు చూస్తున్నది.. ఊరు వాడా ఏకమై చలో వరంగల్ అంటున్నది.. ఎక్కడ చూసినా బీఆర్ఎస్ ఇరవై ఐదేండ్ల పండుగ మీదే చర్చ జరు గుతున్నది. ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్య మించి సాధించి.. పునర్నిర్మాణంలో భాగ స్వామ్యమై ఆకాంక్షల తెలంగాణను ఆవిష్కరించిన కేసీఆర్‌కు ఉమ్మడి జిల్లా బాస టగా నిలుస్తోంది.. పట్ట ణాల నుంచి పల్లెల దాకా.. పార్టీ రజ తోత్సవ సభకు తరలి వెళ్లేందుకు ప్రజలు సంసిద్ధమవుతున్నారు. ఇప్పటికే అనేక నియోజకవర్గాల్లో సభకు దాతలు విరా ళాల రూపంలో తమ కష్టార్జితాన్ని అందించి కేసీఆర్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. జై కేసీఆర్ జై బీఆర్ఎస్.. రజతోత్సవ సభకు తరలిరండి.. జయప్రదం చేయండి అంటూ వాల్ రైటిం గ్‌లతో హోరెత్తిం చారు. జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో భారీగా ఫ్లెక్సీలు కడుతున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తున చలో వరంగల్ సభకు తరలి వెళ్లేలా పార్టీ నేతలు పిలు పుని చ్చారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు మండల కేంద్రాల్లో కార్యకర్తల సమావేశాలు నిర్వ హించి 25 ఏండ్ల పండుగలో భాగ స్వామ్యం కావాలని కోరారు. ఏ తెలంగాణ కోసం అయితే పార్టీని స్థాపించారో.. ఆ ఉద్యమ నేత వెంబడి పాలమూరు అడుగులో అడిగేసింది. తెలంగాణ కోసం ఉద్య మించిన అధినేత కేసీఆర్‌కు 2009లో పాలమూరు జనం నీరాజనం పలికి పార్లమెంట్ సభ్యు డిగా గెలిపించారు. ఎంపీగా ఉంటూనే కేసీఆర్ తెలంగాణ సాధించడంతో పాలమూరు జిల్లా పేరు చరిత్రలో నిలిచి పోయింది. మళ్లీ చరిత్రను తిరగరాసేలా సభకు వేలాదిగా తరలి వెళ్లేం దుకు ఏర్పాట్లు చేసినట్లు మహబూ బ్‌నగర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి 'నమస్తే తెలంగాణ'కు వివరిం చారు.

హోరెత్తిస్తున్న పార్టీ ఆవిర్భా వ సభ పాటలు..

పార్టీ ఆవిర్భావ సభ వరంగల్‌లో నిర్వహి స్తున్న సందర్భంగా కవులు, కళాకారులు రాసి పాడిన పాటలు గ్రామాల్లో హోరేత్తిస్తు న్నాయి. తప్పు చేశాం కేసీఆర్... చలో వరంగల్... బండెనుక బండి కట్టి.. ఆగం అయిపోతున్నది తెలంగాణ.. అంటూ కళాకారులు పాడిన పాటలు ఉర్రూత లూగిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కావడం.. మళ్లీ కేసీఆర్ పాలన ప్రజలు తలుచుకునేలా చేస్తు న్నాయి. ఈ నేప థ్యంలో పార్టీ ఆవిర్భావ సభ అత్యంత ప్రాధాన్యం సంతరిం చుకుంది. ఎక్కడ చూసినా గ్రామాల్లో.. రచ్చ కట్టల దగ్గర చాయ్ హోటళ్ల దగ్గర కేసీఆర్ గురించే చర్చిస్తున్నారు. సెల్ ఫోన్లో కేసీఆర్ ధూంధాం పాటలు ఆక ట్టుకుం టున్నాయి.

రజతోత్సవ సభకు స్వచ్ఛందంగా విరాళాల ఇచ్చిన వారు	
సీసీకుంట మండలం గూడూరు వాసి కురుమూర్తి	రూ.10,000
సీసీకుంట మండలం ఉంద్యాల వాసి మహిపాల్	రూ.10,000
కొత్తకోట మండలం దాసరిపల్లి వాసి మహేందర్	రూ.5,000
సీసీ కుంట మండలం ఉంద్యాల వాసి డీజే రాజు	రూ.5,000
సీసీకుంట మండలం లక్ష్మీదేవిపూర్ వాసి రవి	రూ.2,500

బీఆర్ఎస్ సభను సక్సెస్ చేయాలి

- **వరంగల్‌కు పార్టీ శ్రేణులు, ప్రజలు దండుకట్టాలి**
- **మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పిలుపు**

మక్తల్, ఏప్రిల్ 24 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను సక్సెస్ చేయాల ని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలు పునిచ్చారు. గురువారం మక్తల్‌లోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం మా ట్లాడుతూ గులాబీ దళపతి, మా జీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో 27న వరంగల్‌లో నిర్వహించే సభకు మక్తల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు దండులా బయలుదేరాలని కోరారు. ఆంధ్రా వలస పాలకుల నుంచి తెలంగాణ తల్లిని విముక్తి చేయాలని కేసీఆర్ సంకల్పించి ప్రా ణాలు సైతం లెక్కచేయకుండా ఆమరణ దీక్షకు పూను కొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడుగా అభివర్ణిం చారు. స్వ రాష్ట్రం సాధించిన తర్వాత పదేండ్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉండి రాష్ట్రం అనేక అభివృద్ధి, సం క్షేమ పథకాలను పరు గులు పెట్టించి దేశంలోనే నెంబర్‌వన్‌గా రాష్ట్రాన్ని నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రంలో అనేక వర్గాల వారు ఆనందంగా ఉన్నారని నేడు కాంగ్రెస్ వచ్చిన 18 నెలలకే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిని తీసుకువచ్చారని ఆరోపించారు. అందుకే రాష్ట్రానికి కేసీఆర్ అవసరాన్ని గుర్తు చేసేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ద్వారా వెల్ల డిచే అవకాశం ఉందన్నారు. అందుకే ఈ కార్య క్రమానికి వివిధ మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతిని ధులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రజ తోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆర్డీఎస్ రైతుల ఆశలకు గండి?



మల్లమ్మ కుంట రిజర్వాయర్ ప్రతిపాదిత ప్రాంతంలో నిర్మాణం వద్దని బైఠాయించిన దళిత రైతులు (ఫైల్)

- **వడ్డేపల్లి మల్లమ్మకుంట రిజర్వాయర్‌ను రద్దు చేయాలని దళిత రైతుల వినతి**
- **విచారణ చేసి నివేదిక అందించాలని కలెక్టర్‌కు సూచించిన ఎంపీ**
- **మిగిలిన రైతుల్లో ఆందోళన**

గద్వాల, ఏప్రిల్ 24 : మల్లమ్మకుంట రిజర్వాయర్ చేపడితే తాము భూములు కోల్పోయి నిర్వాసితులుగా మారే అవకాశం ఉందని మల్లమ్మ కుంట రిజర్వాయర్‌ను రద్దు చేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవిని రైతులు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంపీ రైతుల లెటర్‌పై ఎన్‌లార్జ్ చేస్తూ రిజర్వాయర్ నిర్మాణం వల్ల రైతులు నిర్వా సితులుగా మారే అవకాశం ఉందని, రిజర్వాయర్ కోసం సేకరించిన భూములు అన్ని సాగు భూములని దీనిని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని విచారణ చేసి నివేదిక అందించాలని ఎంపీ కలెక్టర్‌కు సూచించారు. దీనిపై పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వాలని ఇరి గేషన్ అధికారులకు కలెక్టర్ లెటర్ పంపగా దానిని ఈఈ పరి శీలిస్తున్నట్లు తెలిసింది. చాలా కాలంగా ఆర్డీఎస్ రైతులు ఈ ప్రాజెక్టు ద్వారా పూర్తి స్థాయిలో పంట పొలాలకు నీరు అందక ఇబ్బం దులు పడుతుంటే రైతుల ఇబ్బందులను గ్రహించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్డీఎస్ రైతుల సమస్యలు పరిష్కరించి పూర్తి స్థాయిలో చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలనే ఆలో చనతో తుమ్మిళ్ల లిఫ్ట్ ఏర్పాటు చేసింది. వాస్తవంగా ఆర్డీఎస్ ప్రాజెక్టు కింద 87,500 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉన్నా ఏనాడు ఇక్కడి రైతులకు అందలేదు. అందుకు కారణం ఆర్డీఎస్ నీటిని అక్రమంగా కర్ణాటక రైతులు మోటర్ల ద్వారా తరలిం చుకు పోతుంటే ఎవరూ పట్టించు కోలేదు. దీంతో కేవలం ఆర్డీఎస్ పరి ధిలో రైతులకు 35వేల ఎకరాలకు మాత్రమే నీరు అందేది. మిగతా ఆయకట్టు అంతా బీడుగా ఉండేది. ఈ విషయం గ్రహించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్డీఎస్ రైతులు ఎదుర్కొం టున్న సమస్యలకు పూర్తి స్థాయిలో పరి ష్కారం చూపాలనే ఆలో చనతో బీఆర్ఎస్ ప్రభుత్వం తుమ్మిళ్ల లిఫ్ట్ ఏర్పాటు చేసి కాల్వల ద్వారా చివరి ఆయక ట్టుకు నీరు అందించింది. అయితే అదే క్రమంలో తుంగ భద్ర నదికి వరదలు వచ్చిన సమయంలో నీటిని తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా ఎత్తి పోసుకుంటే రైతులు సాగు చేసిన భూములకు ఎటువంటి ఇబ్బం దులు ఉండవనే ఆలోచనతో అప్పటి ప్రభుత్వం తుమ్మిళ్ల లిఫ్ట్ కింద మూడు రిజర్వాయర్లను ప్రతిపాదించింది. ఇందులో మల్లమ్మకుంట రిజర్వాయర్, జూలెకల్ రిజర్వాయర్, వల్లూరు దగ్గర ఒక రిజర్వాయర్ నిర్మిం చాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. అయితే మల్లమ్మకుంట రిజర్వాయర్‌ను మొదట పూర్తి చేయాలని 2017లో అనుమతు లు మంజూరు చేశారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే దీని పరి ధిలో 55వేల ఎకరాలకు నీళ్లు అందుతాయని దీంతో ఆర్డీఎస్ రైతులు రెండు పంటలు పండిం చుకోవచ్చు అనే ఆలోచనతో ఈ రిజర్వాయర్‌ను రూ.500కో ట్లతో పనులు పూర్తి అయ్యేలా అంచనాలు రూపొందించారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం కోసం వడ్డేపల్లి మండలం తనగల గ్రామ పరిధిలో 567 ఎకరాల్లో నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం కోసం సేకరించిన భూమిలో 100 ఎకరాలు ప్రభుత్వ భూమి, 250 ఎకరాలకు పైగా దళిత సామాజిక వర్గానికి చెందిన భూములు, 217 ఎకరాలు ఇతరులకు సంబంధించిన భూములు ఉన్నాయి. వీరికి పరిహారం అందించి పనులు ప్రారం భి చాలనుకున్నారు. అయితే ఈ రిజర్వాయర్ నిర్మాణం వల్ల తాము ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ప్రస్తుతం రిజర్వాయర్‌కు సేకరించిన భూముల్లో వేరు శగ, చెరుకు ప త్తి, మిరప, శనగ తదితర పంటలు సాగు చేస్తు వస్తున్నామని ఈ భూములు రిజర్వాయర్ కోసం తీసుకోవడం వల్ల తాము నిర్వాసితులమ వుతామని తమ భూములు రిజర్వాయర్‌లో మునకకు గురైతే ఇక రిజర్వాయర్ ఎందుకని ఈ భూములు తీసుకుంటే వలసలే శరణ్యమని, దీంతోపాటు తమ పిల్లలు విద్యకు దూరమవుతారని దీనిని తాము తీవ్రంగా రైతులు వ్యతిరేకిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవికి రైతులు ఫిర్యాదు చేశారు. గద్వాల కలెక్టర్ సంతో ష్ దీనిని రద్దు చేసే విధంగా ప్రభుత్వానికి పై కార ణాలతో నివేదిక ఇవ్వాలని ఎంపీ కలెక్టర్‌కు రెఫర్ చేసిన లేఖలో పేర్కొన్న ట్లు తెలిసింది. కలెక్టర్ ఈ ప్రాజెక్టుకు సంబం ధించిన ప్రభుత్వ ఉత్తర్వులను(జీవో)ను బాధిత రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారని దీనిని రద్దు చేయాలని రైతులు ఎంపీ కోరగా పూర్తి స్థాయి నివేదిక అందజేయాలని కలెక్టర్‌కు లేఖ పంపంగా దీనిపై పూర్తి స్థాయిలో నివేదిక అందజేయాలని కలెక్టర్ సూపరింటెం డెంట్ ఇంజినీర్ ఇరి గేషన్ అధికారికి సూచిం చారు. ఎంపీ, కలెక్టర్ ఆదేశాను సారంగా బాధిత రైతులపై రిజర్వాయర్ ప్రభావాన్ని అంచనా వేయాలని, ప్రత్యామ్నాయాలను అన్వే షిం చడానికి గ్రామస్తులతో మాట్లాడాలని, దళితుల భూములను రక్షించడానికి ప్రాజెక్టు రద్దుకు సిఫారస్ చేయాలని ఇరి గేషన్ అధికారులకు ఆదేశిం చారు. ఈ ఆందో ళనలను హైలెట్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిం చాలని ఎంపీ లేఖలో ఆదేశించారు. ఈ విషయమై ఇరి గేషన్ అధికారులను వివరణ కోరగా మల్లమ్మకుంట రిజర్వాయర్‌ను రద్దు చేయాలని రైతులు ఎంపీని కోరారని, ఎంపీ క్షే త్ర స్థాయిలో విచారణ చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కు సూచిం చగా కలెక్టర్ రిజర్వాయర్ నిర్మాణం వల్ల ఎటువంటి ఇబ్బందులు కలు గుతాయి, రైతులు ఎందుకు దానిని వ్యతిరేకిస్తున్నారనే వివరాలు సమర్పిం చాలని ఇరి గేషన్ అధికారులను కోరినట్లు కలెక్టర్ ఇచ్చిన లేఖలో పేర్కొన్నారు. ఈ రిజర్వాయర్ రద్దైతే రైతుల ఆశలకు గండి పడడం తోపాటు ఆర్డీఎస్ రైతులు ఆం దో ళన చెందే అవకాశం ఉన్నది. భూ ములు కోల్పోయిన రైతులకు మార్కెట్ ధర ప్రకారం పరి హారం చెల్లిం చాలి లేనిప క్షంలో రైతులకు భూమి బదులు భూమి ఇచ్చే విధంగా చర్య లు తీసుకోవాలని ఆర్డీఎస్ రైతులు కోరుతున్నారు.

రైతులకు గన్నీ గోస!

- **కొనుగోలు కేంద్రాల్లో అరకొరగా బ్యాగులు**

గన్నీ బ్యాగులను ఎగబడి తీసుకెళ్తున్న రైతులు

మాగ నూర్, ఏప్రిల్ 24 : మాగనూ ర్, కృష్ణ ఉమ్మడి మండలాల్లో ఏ ర్పాటు చేసిన కొను గోలు కేంద్రాలకు గన్నీ బ్యాగుల కొరత ఏర్పడింది. దీంతో కొను గోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన వారికి పడిగాపులు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మాగ నూరు మండలంలో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో 10 కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేశా రు. వీటి పరిధిలో రైతులు పంటలు కోసి 20, 25 గడిచినా టోకెన్లు ఇచ్చి గన్నీ బ్యాగులు ఇ వ్వక పోవ డంతో ప్రతి రోజూ వాటి కోసం రైతులు ఏఈవోల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి మండలంలో ఇప్పటి వరకు కేవలం 25 శాతం గన్నీ బ్యాగులు మాత్రమే అందించారని ఇంకా 75 శాతం అందించాల్సిన ఉందని రైతులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం అకాల వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో పంటలు కాపాడు కోవడం కూడా కష్టంగా మారిందని రైతులు వాపోతున్నారు. గురువారం మాగనూరు పీఏసీసీఎ స్‌లో ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రానికి వంద మంది రైతులు గన్నీ బ్యాగుల కోసం వెళ్లగా అందులో సగం మందికి కూడా గన్నీ బ్యాగులు ఇవ్వలేదు. అందులోనూ చాలా వరకు పాతవి, చిని గిపో యిన బ్యాగులే ఎక్కువగా ఉన్నాయని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మాగ నూరులోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక మారుమూల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల్లో ఎలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో కేసీఆర్ హయాంలో కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగులు కొరత లేకుండా పంపించి రైతులను ఇబ్బందుల పాలు చేయకుండా ఆదుకున్నారని, కాంగ్రెస్ వచ్చిన తర్వాత రైతులకు అన్ని కష్టాలే వచ్చాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగులను పంపించి వీలైనంత త్వరగా ధాన్యం కొను గోళ్లు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

నాడు ఎండబెట్టి.. నేడు వృథానా?

మాగనూరు శివారులో కాల్వలో వృథాగా పారుతున్న నీళ్లు

మాగనూరు, ఏప్రిల్ 24 : మాగ నూరు మండలంలో కాల్వల ద్వారా వృథాగా సాగునీరు పారు తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల కిందట మాగ నూరు, కృష్ణ మండలాల్లో పంటలు ఎండిపోతాయని సంగంబండ రిజర్వాయర్లో మోటర్లు పెట్టి, లెఫ్ట్ హై లెవెల్ కెనాల్, లెఫ్ట్ లో లెవెల్ కెనాల్, అలాగే రైట్ హై లెవెల్ కెనాల్, రైట్ లో లెవెల్ కెనాల్ కాల్వల ద్వారా సాగునీరు అందించాలని రైతులు మొర పెట్టుకున్నారు. అప్పుడు ఏ ఒక్క అధికారి కూడా పట్టిం చుకోలేదు. కానీ ప్రస్తుతం పంట కోతలు అయిపో యిన అనంతరం అధికారులు కాల్వల్లోకి వృథాగా నీటిని విడుదల చేస్తున్నారు. అసలే వేసవి కావ డంతో ఆయా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడి, బోర్లలో నీరు ఇంకిపోయి నానా అవస్థలు పడుతుంటే సాగు నీటి అధికారులు మాత్రం అవేమీ పట్టించు కోకుండా పంటలు పూర్తయ్యాక సాగునీటిని విడుదల చేయడంపై రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఉన్న నీటినైనా కాపా డకుంటే వేస విలో తాగునీటి ఇబ్బందులు ఉండవని, అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

- **సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్**

అలంపూర్ చౌరస్తా, ఏప్రిల్ 24 : జోగు ళాంబ రైల్వే హాల్ట్‌లో అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ అన్నారు. గురువారం ఉండవల్లి మండలంలోని ఉన్న జోగుళాంబ హాల్ట్‌లో రూ.6 కోట్లతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులు పరి శీలించారు. మొదట ఆయన జోగుళాంబ రైల్వే స్టేషన్‌కు రావడంతో సౌత్ సెంట్రల్ ఉద్యో గుల కర్నూల్ బ్రాంచ్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి మున్నాజీరావు స్వాగతం పలికి శాలువాతో సన్మానిం చారు. అనంతరం ప్లాట్‌ఫాం, విశ్రాంతి గదులను పరి శీలించారు. రైల్వే వంతెన, ట్రాక్ నమూనాను పరిశీలించారు. ఆయన వెంట జోగుళాంబ రైల్వే అధికారులు పాల్గొన్నారు.



జోగుళాంబ రైల్వేస్టేషన్‌లో పనులు పరిశీలిస్తున్న జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

అర్చకుడు ఆనంద్‌శర్మ సస్పెన్షన్

అలం పూర్, ఏప్రిల్ 24 : అలం పూర్ జో గుళాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆల యాల ఉప ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మపై దేవా దాయ శాఖ సస్పెన్షన్ వేటు పడింది. కొంతకాలంగా ఆలయ ప్రతిష్టకు భంగం కలిగిం చాలని, అక్రమాలకు పాల్పడ్డాడని ఆయనపై వివిధ రకాల ఆరోపణలు వచ్చిన నేప థ్యంలో దేవాదాయ శాఖ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. అనంతరం ఆరోపణలు రుజువు కావడంతో ఆయనపై క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా రాష్ట్ర దేవా దాయ శాఖ గురువారం సస్పెన్షన్ వేటు వేసింది. తక్షణమే అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తు గురువారం లేఖ విడుదల చేసింది. అంతేకాకుండా అర్చకుడు ఆనంద్‌శర్మ జిల్లా హద్దు దాటి వెళ్ల కూడదని, ఆలయంలో విధుల్లో ఉన్నప్పుడు పూజా కార్య క్రమాలకు సంబం ధించిన దేవస్థానం ఆభర ణాలు, వస్తు వులు అప్పగిం చాలని సూచించింది.

నాపై రాజకీయ కుట్ర జరిగింది : ఆనంద్‌శర్మ

నేను 24 ఏండ్లుగా ఆలయంలో విధులు నిర్వ హిస్తున్నా.. డ్యూటీలో భాగంగా ఇప్పటికే పలు అవార్డులు అందుకున్నాను.. ఇంత వరకు లేని ఆరోపణలు ఇప్పుడే వచ్చాయా..? ఇది ముమ్మాటికీ నాపై రాజకీయ కుట్ర జరి గిందని ఆనం ద్‌శర్మ అన్నారు. ఈనెల 21న రెండు ఇంక్రిమెంట్లు కట్ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు.. తాజాగా 24న విచారణలో ఆరోప ణలు రుజువయ్యాయని, సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. దేవా దాయ శాఖ నుంచి వెలువ డిన ఉత్తర్వులలో నాపై ఎన్ని ఆరోప ణలు వచ్చాయి.. ఏ ఆరోపణ రుజువైంది.. వివరంగా తెలియజేయకుండా సస్పెండ్ ఎలా చేస్తారన్నారు. ఇది కేవలం రాజ కీయ కుట్ర ప్రేరేపితంగా జరి గిందని, ఏది ఏమైనా చివరికి న్యాయమే గెలు స్తుందని నమ్ముతున్నానని చెప్పారు.

College Code : 54214

C.V. రామన్ జూనియర్ కళాశాల

నంది‌హిల్స్, వనపర్తి. / 8686002333 / 9010657875. GROUPS : MPC / BiPC / CEC / MEC E/M & T/M.

INTENSIVE JEE MAINS / NEET & EAMCET BATCHES

IPE-2025, FIRST YEAR, SECOND YEAR ఫలితాలలో STATE LEVEL MARKS తో విజయభేరి మ్రోగించిన మా విద్యార్థులు

Jr.MPC 467/470 Saniya | Jr.MPC 465/470 E. Sravani

464 P.G. Thanushree, 464 Y. Sukanya, 464 V. Meghana, 463 Sriharsha, 462 Ishwarya, 462 Hemalatha, 462 Akshaya

461 Kurumurthy, 461 V. Lokesh, 461 Amthul Soha, 460 N. Srinivas, 460 K. Anil, 460 Madhu, 460 Swathi, 460 Hansika

400 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 137 మంది.

Jr. BiPC 435/440 Laxmi Narayana | Jr. BiPC 431/440 Madhumohan Reddy | Jr. BiPC 428/440 Suryavarshini

Jr. MEC 490/500 H. Nandhini | Jr. MEC 485/500 Gnaneshwari | Jr. CEC 440/500 R. Vaishnavi

DISTRICT RECORD 990 పైగా మార్కులు సాధించిన 8 మంది మా విద్యార్థులు

Sr.MPC 993 T. Charan Teja | 993 Arshiya

Sr.MPC 992 Radhika | 992 T.C. Akshaya | 992 Vishwateja

991 R. Sandhya | 990 K. Akshitha | 990 M. Thulasi

Sr.BiPC 988 R. Akshaya | 984 M.Mounika | 982 D. Swetha | 982 Navya | Sr.CEC 983 K.Venkat

900 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 160 మంది.